# - పిక్నిక్స్ -

★

రచన : శ్రీ ఎస్. వి. రమణ

కార్తీక మాసం వస్తోంది అంటే అందరూ పిక్నిక్ కి వెళ్ళాలి అని హడావిడిపడుతూవుంటాము. పిక్నిక్స్ అంటే విహార యాత్రలు అని అర్థము. వీటినె మనము వనభోజనాలు అంటాము.

సంవత్సరము అంతటిలోను కార్తీక మాసంకు ప్రత్యేకతవుంది. పవిత్రమైన మాసం ఇది. కొందరు పెద్దలు, ఆచారవంతులు ఉల్లిపాయనువాడరు ఈ మాసంలో. ప్రతీ సోమవారము ఈశ్వరునికి ప్రీతిదినంగా భావించి, ఉదయమునుంచీ సాయంకాలమువరకూ కఠిక ఉపవాసమువుండి సాయంకాలము నక్షత్ర దర్శనము చేసుకొని పిండి వంటలు అవీ చేసుకొని భోజనాలు చేస్తారు.

ఇక వనభోజనాలలో తమతమ కులబేధాలు లేకుండా అందరూ సరదాగా భోజనాలు చేస్తారు. ఆరోజంతా సరదాగా గడుపుతారు.

కార్తీక మాసంలో చలి ప్రారంభము అవుతుంది. ఉషఃకాలమునందు మంచు కురుస్తుంది. కొండలన్నీ ఈమంచు తెరలతో గప్పబడి తెల్లగా వెండి శిఖరాల లాగ మెరుస్తూవుంటాయి. భూమిపైనున్న గరికపై తెల్లవారు ఝామున మంచు కురుస్తుంది. అందుచే మంచు బిందువులు సూర్యోదయముకాగానె తెల్లటి ముత్యాల్లా మెరుస్తూ నేత్రానందకరముగా వుంటాయి.

మంచి తోటలు, అందమైన కొండలోయలు వాగులు, జలపాతాలు, వాటినె వాటర్ ఫాల్స్, అంటాము, దేవాలయములును మనవాళ్ళు ఈ వనభోజనాలకి అనువైన ప్రదేశములుగా నిర్ణయించుతారు.

స్థల నిర్ణయముకాగానె చందాలు వసూలుచేస్తారు. అందరికీ అనువైన దినము నిర్ణయముచేసుకొని వసూలు చేసిన సొమ్ముతో కావలసిన సామగ్రి కొనుక్కుంటారు. నిర్ణయించుకొన్న రోజునకు ముందురోజు రాత్రే కొంత మంది నిర్ణయించిన చోటకు ప్రయాణమై వెళ్ళి వీరు పగటి రోజునకు కావలసిన (వంటలు) మొదలగునవి సన్నాహాలుచేస్తారు. ఉదయాన్నె మిగతావారు వచ్చి వీరితో కలుస్తారు, అందరూ కలిసి సరదాగా వండు కొంటారు, తరువాత ఆటలు ఆడతారు క్యారమ్స్, రింగ్ టెన్నిస్, కబాడీ, బేడ్ మెంటన్, కొక్కో, పేకాట, హౌసీ మొదలగు ఆటలు ఆడుతారు, పాటలు వచ్చినవారు పాడుతారు. సరదాగా ఆడి, పాడి సాయంకాలమువరకు కాలం గడుపుతారు. కెమెరా వుంటె అందరూ కలిసి భోజనాలు పంక్తివద్ద ఫోటో తీసుకొంటారు. సీనరీలు చక్కటివి తీసుకుంటారు. సామానంతా సర్దుకొని సాయంకాలము తిరిగి ఎవరి నివాసములకు వారు వెళ్ళిపోతారు.

అయితే ఈ విహార యాత్రలు కేవలము సరదాగా కాలం గడపటానికే గాకుండా పిల్లలయొక్క విజ్ఞానాన్ని అభివృద్ధిపరిచేవిగాకూడా వుండాలి.

స్కూల్లో చదువుకొంటున్న విద్యార్థులను మాష్టర్లు విహార యాత్రలకు తీసుకువెళ్ళుతూ వుంటారు. అటు వంటప్పుడు మంచి ప్రదేశాన్ని నిర్ణయించాలి, సైన్సుకు సంబంధించిన ప్రదేశాలకిగాని, చారిత్రాత్మిక ప్రదేశాలకి గాని, పారిశ్రామిక ప్రాధాన్యతగల ప్రదేశములుగాని ఈ విహార యాత్రలకు నిర్ణయించుకుంటె విద్యార్థులు తమ విజ్ఞానాన్ని పెంపొందించుకొనుటకు అనుకూలముగా వుండును. వారు ఆ ప్రదేశాన్ని చూచినపుడు విద్యార్థులు అచ్చటి విశేషములు తమ పుస్తకములపై 'నోట్స్' చేసుకోవాలి, ఒకరితో మరియొకరు చర్చించుకొని, ఒకరికి అర్థముకాని విషయాలు మరియొకరు చెప్పుకుంటె వాళ్ళ మెదడులో బాగా నాటుకొంటాయి మరచి పోకుండా. టీచర్లు విద్యార్థుల కేవలం వినోదముతో కాలక్షేపముచేయుటముతోనె సరిపెట్టకుండా, ఆ విషయము టీచర్లు ఆ ప్రదేశముయొక్క ప్రాముఖ్యతను గుర్తించునట్లు వారి దృష్టిని తీసుకురావాలి, వారికి అర్థంగాని విషయాలను ఓర్పితో అర్థము అగునట్లు బోధపరచాలి.

ఇట్టి విహార యాత్రలవలన విద్యార్థులకు ఎన్నో ఉపయోగములున్నాయి, వీటివలన ఒకరితోనొకరు కలిసిమెలిసి పేదా, ధనిక బేధములు లేకుండా సంఘములో జీవించడము అలవాటు అవుతుంది. ఈ పిక్నిక్, నిర్వహించడానికి ఒక నాయకుడు అవసరముగదా? ఆ బాధ్యత విద్యార్థులలో సమర్థులు అయినవారిని ఎన్ను

కొని వారికి అప్పగించితే, వారికి పదిమందినీ ఎలా కంట్రోలుచేయాలో తెలుస్తుంది. మరియు సామాను కొనుటకు ఎస్టిమేట్ వేయుట మొదలగునవి, అలవాటు పడి భావి జీవితంలో ఉపయోగిస్తాయి. వ్యక్తిత్వము పెరుగుతుంది.

ఉపాధ్యాయులు పిక్నిక్సులో విద్యార్థులతో కలిసి మెలిసి వారితో సమానంగా సంచరించి, వారికి తెలియని విషయాలు తెలుసుకునేటట్లుచేసి వారిని ఒక వ్యక్తిగా నిలబెట్టే బాధ్యత వారిపై వుంది. విద్యార్థులకు 'డిసిప్లిన్' అంటే క్రమశిక్షణ అలవడుతుంది. అందుకు ప్రతీ సంవత్సరము ఈ విధమైన 'ఎక్స్కర్షన్' ఏర్పాటుచేస్తారు. సాధారణంగా ఇవి కార్తీక మాసంలో ఏర్పాటుచేస్తారు. అప్పటికి క్వార్టర్లీ పరీక్షలు అయిపోతాయి. వర్షఋతువు అయిపోతుంది. రాత్రులందు వెన్నెల తెల్లగా, చల్లగా హాయిగా కాస్తుంది ప్రకృతి ఆహ్లాదకరంగా వుండును.

కొందరు తల్లితండ్రులు తమ పిల్లలు, స్కూలు పిల్లలతో కలిసి పిక్నిక్ వెళ్ళుతాము అంటే 'వద్దు నాయనా, ఆదొమ్మిలో తప్పిపోతావు. దెబ్బలు అవీ తగులుతే ఎవరుచూస్తారు. ఎవరిగొడవల్లో వారు ఉంటారు అనిపిరికిమందు నూరిపోసి, వారిలోని ఉత్సాహాన్ని ఆనందాన్ని అణగద్రొక్కి, ఒంటెత్తువారిగా తయారు కావడానికి కారకులౌతారు.

స్కూలులోగాని, మిగతా స్నేహితులతో సరదాగా


ప్రసిద్ధి పొందిన

"VICAWO"

జంకాళమునూ - బెడ్ షీట్లనే ఎల్లప్పుడూ

ఉపయోగించండి.

కమిషన్ పద్ధతిపై ఏజెంట్లు కావలెను.

———— : వివరములకు : ————

VISALATCHI ÇARPET WORKS,

P. B. No. 33, BHAVANI

(Via) Erode, S. Rly.


★

పి. యస్. ఆర్. పిక్చర్స్‌వారి

"సీతారామ వనవాసం" లో

రాముడుగా—రవి,

సీతగా— జయప్రద.

★



పిక్నిక్స్ వెడతామంటే తల్లిదండ్రులు తగిన జాగ్రత్తలు చెప్పి, పిల్లలకి అనుమతినిచ్చి వారిని ప్రోత్సహించాలి. వారిని ఉత్సాహవంతులుగా చేయాలి. క్రమశిక్షణ గలవారికి, భావి భారత పౌరులుగా తయారుచేయాలి అంటే వారికి తగిన స్వేచ్ఛను ఇవ్వాలి.

బాలికలను అయితే అసలే పర్మిషను ఇయ్యరు సనాతన దంపతులు. 'మమ్మీ! మా స్కూలు పిల్లలంతా విహార యాత్రకు హంపీ విజయనగరం వెళ్ళుతున్నారు. నాన్నగారిని చందాలడేనమ్మా నేనూ వెళ్ళుతాను!' అని ఆ ముద్దులగుమ్మ తల్లిని అడిగితే, ఆ తల్లి 'వద్దు తల్లీ, నామాట విను, అసలేమీ బడిలో మగపిల్లలు మంచి వారుగారు, నిన్ను అల్లరిచేస్తారు. అయినా పెళ్ళి అయి అత్తవారింటి కెళ్ళేదానవు. నీకు ఈ పిక్నిక్ లెందుకే,' అని ఆ అమ్మాయిలోవున్న ఉత్సాహాన్ని, సంతోషాన్ని నీరుగార బెడుతుంది ఆ ఇల్లాలు. అందుచే పిల్లలు సంకుచిత స్వభావులుగా మారుటకు అవకాశమున్నది.

అయితే అందరు తల్లిదండ్రులు ఈవిధంగా సంకుచిత స్వభావులుగా వున్నారు అంటే లేరు. కొందరు తల్లిదండ్రులు పిల్లలు అడగగానే పర్మిషను ఇచ్చి, వారిలోని ఉత్సాహాన్ని పైకితీసుకునివస్తారు. ఎప్పుడేరా మీ వనభోజనాలు, ఈ ఏడు ఇంకా మీ బడివాళ్ళు నిర్ణయించుకోలేదు, అప్పుడే కార్తీక మాసం వచ్చేస్తుందే అంటూ పిల్లలకు జ్ఞాపకముచేసి ప్రోత్సహించే తల్లిదండ్రులు లేకపోలేదు.

వాటర్ ఫాల్స్, ఫ్యాక్టరీలు మొదలగు స్థలాలు చూడటానికి విద్యార్థులను పిక్నిక్కు తీసుకువెళ్ళినచో వారు ప్రమాదమైన స్థలాలకు వెళ్ళకుండా, నిర్ణీత ప్రదేశములలోవుండి చూచునట్లు ఉపాధ్యాయులు తగు జాగ్రత్తలు తీసుకోవాలి. పిల్లలయొక్క పూర్తిబాధ్యత ఉపాధ్యాయులదే. కావున వీరు అప్రమత్తులై క్రమశిక్షణతో విద్యార్థులను ఉంచాలి.

WECO

మోటార్లు-పంపులు


మరియు

మోనోబ్లాక్‌లు

* చక్కని పరుగు.
* చిరకాల మన్నిక.
* ఖర్చులో తక్కువ.

మా తయారింపులు

* 3 ఫేస్ ఎలెక్ట్రిక్ మోటారులు.
* సింగిల్ ఫేస్ మోటారులు.
* సెంట్రిఫ్యూగల్ పంపులు.
* డొమెస్టిక్ పంపులు.
* మోనోబ్లాక్ సెట్స్.



: వివరములకు :

వేకెఫీల్డ్ ఇంజినీరింగ్ కంపెని

పీలమేడు [తపాలు పెట్టె నెం. 1623] కోయంబత్తూరు-641004.

స్టాకిస్టులు :—శ్రీ వరదరాజా ఏజెన్సీస్, 4-5-168, మహంకాళి స్ట్రీట్, సికిందరాబాద్-500003.

**Edited and Published by A. N. Raghavachar, No. 6-B, Murugesa Mudali Street, Madras-600001.**
**Printed by G. Kulasekaram at Giridhar Art Printers, 17 & 19, Badrian Street, Madras-600001.**